# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 31, జనవరి 2025 16 పేజీలు




## ఎన్నికల ప్రవర్తనా నియామవళిపై దిశా నిర్దేశం



16లో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..



# మూడో రోజు కొనసాగుతున్న సర్వే

- ఇప్పటికీ రెండు వందల ఎకరాలు సర్వే చేసిన వైనం
- ఇప్పటికే సర్వే నెంబర్ 437లో రెండు టీములుతో సర్వే
- డిజిపిఎస్ సిస్టంతో సర్వే
- మోకపైన కొందరు మాత్రమే పంటలు సాగు
- చాలామంది పట్టాలు పొందిన వారు మోక పైన లేని వైనం
- సర్వేను పరిశీలించిన జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్
- నేడు మరో టీములు సర్వే నెంబర్ 251 ను సర్వే చేయనున్న వైనం
- నర్సింగాపూర్ ప్రభుత్వ భూములపై ఏం జరుగుతుందోనని జిల్లా ప్రజలు ఎదురుచూపులు.



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ భూమిని కొందరు ఎలాంటి ఆధారాలు లేకుండానే ప్రభుత్వ భూమి పట్టా చేసుకొని కబ్జా చేసుకోవడంతో విషయం బరుగతం కావడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సర్వే ప్రారంభించారు. జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామ శివారులోని 437 సర్వేనెంబర్ లో గల 387ఎకరాల 21 గుంటల భూమి కలదు. ఈ ప్రభుత్వ భూమిలో 2010 నుండి 2022 మధ్యకాలంలో కొందరు భూబా కాసు ర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉద్యోగులు కుమ్మక్కాయి వారి అవసరాలకు అనుగుణంగా పట్టాలు చేయించుకొని పహానిలో ఎక్కించుకొని ధరణిలో నమోదు చేసుకొని రైతుబంధు పొందుతున్న విషయం తెలియడంతో ఇటి విషయాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశాడు . దీంతో ఈ భూకబ్జా వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది.

## సుకుమా జిల్లాలో తొమ్మిది మంది
# మావోయిస్టుల లొంగుబాటు



2 లో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో తొమ్మిది మంది మావోయిస్టులు లొంగిపోయారు.మావోయిస్టు పిఎల్ జి ఏ ( పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ) బెటాలియన్ నెంబర్ 1లో చురుగ్గా పనిచేసిన ఇద్దరు మావోయిస్టు దంపతులు ఉన్నారు. లొంగిపోయిన నక్సలైట్లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మొత్తం రూ.52 లక్షల రివార్డును ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం" మరియు "నియాద్ నెల్లానా పథకం" అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలీసుల ప్రభావం పెరుగుతుండటం వలన లొంగుబాటులు జరుగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## ఆరోగ్య, ఆశ కార్యకర్త
# బాలింతల గృహాలను సందర్శించాలి




జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ 16లో..

జగిత్యాలబ్యూరో, ప్రభాతవార్త: ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రతి బాలింత ఇల్లు సందర్శించి బాలింతలు తీసుకునే జాగ్రత్తలు తెలియజే యడంతో పాటు, చిన్న పిల్లలకు పాలు పట్టడం స్నానాలు చేపించడం తదితర జాగ్రత్తలు తెలుపాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారుస్థానిక జిల్లా వైద్యాధికారి..


## త్రాగు నీటి ఎద్దడి రాకుండా
# పకడ్బందీ చర్యలు



16లో..

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష

## హైకోర్టుకు చేరిన కరీంనగర్
# టీయూడబ్ల్యూజే ఎన్నికల వ్యవహారం



HON'BLE SRI JUSTICE NAGESH BHEEMAPAKA

WRIT PETITION No.1878 of 2025

ORDER:

16లో..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: గతేడాది డిసెంబరులో జరిగిన కరీంనగర్ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)ఐజేయూ ఎన్నికల వ్యవహారం హైకోర్టుకు చేరింది. టీయూడబ్ల్యూజే కరీంనగర్ విభాగంలో సభ్యత్వ నమోదులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ యూనియన్ సభ్యుడైన చెలుకల రామక్రిష్ణరెడ్డి ఎన్నికలకు ముందు జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు.అనంతరం అదే ఎన్నికల్లో పోటీ చేసిన రామక్రిష్ణరెడ్డి ఎన్నికల ప్రక్రియపై పలు అభ్యంతరాలు లేవనెత్తారు..

# మూడో రోజు కొనసాగుతున్న సర్వే

మొదటి పేజి తరువాయి..

ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు 437 సర్వేనెంబర్ భూమిని సర్వే చేయాలని రెండు రెవెన్యూ టీంలు ఏర్పాటు చేసి డిజిపిఎస్ గ్లోబల్ పొజిషన్ సిస్టంతో సర్వే ప్రారంభించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వేలో మోకాపై ఎవరున్నారు ఎవరికి ఎంత పట్టా ఉన్నది ఎవరు సాగు చేస్తున్నారు అనే విషయాలు తెలియని ఉన్నాయి. కాగా ఇప్పటివరకు 200 ఎకరాల భూమిని సర్వే చేయగా మోకాపై కొందరు రైతులు మాత్రమే ఉండగా, పట్టా చేసుకున్న అనేకమంది మోకాపై లేకపోవడంతో రెవెన్యూ అధికారులు ఆశ్చర్యపోతున్నారు.

నేటినుండి మరో రెవెన్యూ టీం తో సర్వేనెంబర్ 251 యొక్క ప్రభుత్వ భూమిని సర్వే డానికి సిద్ధమయ్యారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వ భూమిని ఎలా పట్టాలు పొందారు మోకాపై ఎవరున్నారు ఎవరు ఎవరు లేరు ఎవరు ఏ పంటలు సాగు చేస్తున్నారు ఎవరైనా అట్టి భూమి కమర్షియల్ గా ఉపయోగిస్తున్నారా తదితర విషయాలు తెలుసుకొని నివేదికలు తయారు చేసిన



అనంతరం అట్టి భూమిని స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. కాగా రెండు రోజుల నుండి జరుగుతున్న ఈ సర్వేను గురువారం జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు





## పట్టణంలో వ్యాపారవేత్త గృహంలో బ్రహ్మశ్రీ తీ గుళ్ల విషుశర్మ, గారిచే అష్టాదశ పురాణాల వైభవ ప్రవచనాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం రామ్ బజార్ లోని ప్రముఖ వ్యాపారవేత్త, బోనగిరి వెంకటేశం, అంజమ్మ పుణ్య దంపతుల గృహంలో, ప్రముఖ వేద పండితులు, పురాణ బ్రహ్మ బిరుదాన్కితులు, సభాపతి, బ్రహ్మశ్రీ తీ గుళ్ల విషుశర్మ, గారిచే అష్టాదశ పురాణాల వైభవం గురించి, ప్రవచన కార్యక్రమం, తొమ్మిది రోజుల పాటు జరుగుతుందని, నిర్వాహకులు తెలిపారు. ఈరోజు కూర్మ పురాణం, నారద పురాణం, అగ్ని పురాణం,గురించి ఆచార్యులు చక్కగా వివరించారు. ప్రవచనాలు వింటుంటే శ్రోతలు లీనమై వినడం కనిపించింది. ఈనాటి కార్యక్రమంలో, మాత లు, కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండల విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ స్పష్టం చేసారు 1912 నంబర్ 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు

## క్షేత్ర సందర్శనలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులువ్యవసాయ పంటలపై అవగాహన

ఎండపల్లి ప్రభాత వార్త: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులను వ్యవసాయ పంటల పరిశీలన కొరకు క్షేత్ర సందర్శనకు ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆద్వర్యంలో విద్యార్థులను తీసుకువెళ్ళారు. మన భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయం , ఆధారిత రంగాలలు. ఉపాధి పొందుతారని, వివిధ శీతోష్ణస్థితులలో, వివిధ ప్రాంతాలు ఆయా కమతాల రకాలను అనుసరించి పంటలు సాగు చేస్తారని విద్యార్థులకు,ఉపాధ్యాయులు వివరించడంతో పాటు గుల్లకోటలో సాగు చేసిన వరి, పత్తి, మొక్కన్న పంటలను మామిడి తోట, కూరగాయల సాగును విద్యార్థులకు వివరించి వారితో పలిశీలింప చేయడం జరిగింది.ఈ కార్యక్రమంతో భాగంగా "వనభోజనాలు" ఏర్పాటు. చేయడం జరిగిందని, అలాగే 4, వ, తరగతి విద్యార్థిని బుర్ర ఇందుప్రియ. జన్మదినం సందర్భంగా వారి ఆమె తండ్రి) బుర్ర విజయ్ విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. వింధు కనం ఏర్పాటు చేసిన బుర్ర) విజియ్ ను,అభినందిస్తూ,అలాగే ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి, ప్రశాంత్, నరేష్ కుమార్, క్రిష్ణారెడ్డి శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డులకు దరఖాస్తునకు మార్చి 31 వరకు గడువు పెంపు

సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం పొందుటకు చివరి అవకాశాన్ని కల్పిస్తూ మార్చి 31 వరకు గడువు పెంచిందని ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. సింగరేణి కార్పొరేట్ వారు జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఇంత వరకు మెడికల్ కార్డు పొందని, రిటైర్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు 60 వేల రూపాయల కంట్రిబ్యూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు ఏదైనా కారణాల వలన ధరఖాస్తు చేసుకోని అర్హత గల మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డు పొందుటకు సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కలిపించిందని తెలిపారు. అలాగే ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లైవ్ సర్టిఫికెట్‌ను ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఆన్ లైన్‌లో మీసేవ ద్వారా సమర్పించాలని వారు తెలిపారు. ఆర్జీ 2 ఏరియా విశ్రాంత ఉద్యోగులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## జిల్లాలో కట్టుదిట్టగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష .. ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

శాసన మండలి సభ్యులు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ ని ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్ లు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, విఎస్‌టి, వివిటి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో పెండిరగ్ ఉన్న పట్టభద్రులు, టీచర్స్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని అన్నారు. గురుకులాలలో ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ అడ్మిషన్‌లు ఫిబ్రవరి 1 చివరి తేదీ ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాహసిల్దార్ ల వద్ద పెండిరగ్లో ఉన్న ఆదాయ, కుల, నివాస, సర్టిఫికెట్లు ఈనెల 31 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్ :మండలం పొట్లపల్లి గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం జరిపారు ఈ సందర్భంగా గ్రామంలో నీ ఎస్సీ కాలనీలో సమావేశ నిర్వహించి వారి నిర్దేశించి స్థానిక తహసిల్దార్ వకీల్ మాట్లాడుతూ ఎవరైనా వివక్ష చూపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు వివక్ష చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత పై విద్యార్థులకు అవగాహన

ఓదెల ప్రభాతవార్త: ఓదెల మండలం లోని కస్తూర్బా బాలికల పాఠశాల లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, పిల్లల హక్కులు మరియు చట్టాలు, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు , అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్ , పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుశీల, ఉపాధ్యాయులు సుమలత, సునిత, కావ్య, అనుశ్రీ,, బాలల పరిరక్షణ కమిటీ సభ్యురాలు వంగల శ్యామల, కమ్యూనిటీ ఎడుకేటర్ బి. శ్యామల, విద్యార్థినిలు పాల్గొన్నారు

## సుకుమా జిల్లా లో తొమ్మిది మంది మావోయిస్టుల లొంగుబాటు

లొంగిపోయిన 2 పురుషులు మరియు 4 మహిళా నక్సలైట్లపై ఒక్కొక్కరికి రూ. 8 లక్షలు, 1 మహిళపై రూ. 2 లక్షలు మరియు 2 మహిళా నక్సలైట్లపై రూ. 1 లక్ష చొప్పున మొత్తం రూ. 52 లక్షలు రివార్డు ప్రకటించారు.మావోయిస్టులు లొంగిపోయేలా ప్రోత్సహించడంలో డీఆర్‌జీ, నక్సల్ సెల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ పోలీస్ స్టేషన్ చింతగుఫా మరియు రెండవ బెటాలియన్ దిళిశినీ, 204 కోబ్రా బెటాలియన్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ప్రత్యేక పాత్ర పోషించారని సుకుమా పోలీసులు వెల్లడించారు.

## జడ్పిహెచ్ఎస్‌కు పూర్వ విద్యార్థుల బెంచీల వితరణ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో గురువారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200203 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 6000/ రూపాయల విలువ గల రెండు డేస్క్ బెంచీలు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్, ఉపాధ్యాయ బృందం,పూర్వ విద్యార్థులు నేవురి శ్రీనివాస్,పిల్లి సంపత్,కోడూరి సతీష్,సంగెం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాలలో సివిల్ రైట్స్ డే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని గురవారం నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పౌరహక్కుల గురించి వివరించారు. అదేవిధంగా మండల నాయకులు రామగిరి రమేష్ మాట్లాడుతూ దళితులు చైతన్యవంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, ఎస్ఐహైమాదుళ్ల, గ్రామ కార్యదర్శి ఆసియా నిశాంత్, మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు, మహేష్, ప్రవీణ్, సమ్మయ్య, శంకర్ గ్రామస్తులున్నారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దేశం యొక్క స్వాతంత్రం, ఐక్యత, సామరస్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులందరిని స్మరించుకుంటూ వారికి నివాళులర్పించి, వారి ఆత్మ శాంతి చేకూరాలని ఉద్యోగులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి బూక్య దేశాయి, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, పర్యావరణ అధికారి వేణు, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని వాహనదారులందరూ వాహన పన్నును సకాలంలో చెల్లించాలి

జిల్లా రవాణా అధికారి పి. రంగారావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహన పన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సుమారు 3 వేల 120 వాహనాలు వాహన పన్ను చెల్లించకుండా తిరుగుతున్నాయని తెలిపారు. వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు సమీపంలోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి ఆర్టీసీ బస్సు డిపోకు ఎంపీడీవో కార్యాలయ భూమిని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డులోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు. నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్‌ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు. శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్‌లో అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఆస్తి పన్ను పనులు, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టియుఎఫ్ఐడిసి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ శాంతి నగర్‌లోని సెంటర్ డ్రై రిసోర్స్ సెంటర్, మేడిపల్లి డంప్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగం, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### విషపురుగు కాటుకు కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న బండి మదనయ్య విషపురుగు కాటుకు మరణించాడు వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 26 తారీకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేసిన అనంతరం సాయంత్రం జెండా తీసి పాఠశాలలో ఉన్న స్టోర్ రూమ్ లో జెండాను భద్రపరిచేందుకు వెళ్లాడు అందులో మదనయ్య కుడి కాలుకు ఏదో విషపురుగు కాటేసింది ఇంటికి వెళ్లిన మృతుడు తన కుమారుడితో చెప్పగా ఉదయాన్నే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో తరలించగా మధునయను డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

### పోలీసుల అదుపులో బండపల్లి యువకుడు గంజాయితో సంబంధం ఉందని విచారణ

చందుర్తి జనవరి 30 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన యువకున్ని గంజాయి రవాణా దారులతో సంబంధాలు ఉన్నాయన్న ప్రచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గంజాయి రవాణా దారులతో సంబంధాలతో ఉన్నాయన్న సమాచారం మేరకు ఇద్దరితోపాటు మరో నలుగురు పేర్లు గ్రామస్తులతో చర్చించినట్లు ప్రచారం జరుగుతుంది. గత కొద్ది రోజులుగా గ్రామంలో గంజాయి గుప్పుమంటోందని ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో యువకుడ్ని అదుపులోకి తీసుకోవడంతో గ్రామంలో ఎవరెవరి పేరు బయటకు వస్తాయని చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపితే సంబంధాలు ఉన్న వ్యక్తుల పేర్లు బహిర్గతం కానున్నాయి.

### లోకపేటలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం ఈ సందర్భంగా అధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించి ఎవరైనా వివక్ష చూపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు వివక్ష చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య ఏఎస్ఐ చంద్రమౌళి గిరిధవరి జయలక్ష్మి కానిస్టేబుల్ సతీష్ పంచాయతీ కార్యదర్శి మనీ నుద్దీన్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

### కులవృత్తులకు ఉపాధి కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశానికి వెలుగులే కాదు స్థానికంగా కులవృత్తులకు ఉపాధి కల్పించాలని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ (బిఎస్‌సిపి) జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ ఫేస్ 2 నిర్మాణానికి మంగళవారం పర్యావరణ కాలుష్య బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిగా పోలీసు పహారా నిర్బంధంలో కొనసాగిందని, ప్రజల అభిప్రాయాలు లేకుండా నిర్వహించే సభ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఎలా అవుతుందని ప్రశ్నించారు. వేలాది ఎకరాలు కోల్పోయి వ్యవసాయ ఆధారిత భూములు కోల్పోయి రైతులు, నీటి కాలువలు, చెరువులు, కుంటలు, ఈత, తాటి వనం విద్యుత్ ప్రాజెక్టుకు దారదాత్తం చేస్తే చేపలు పట్టే మత్స్యకారులు, ముదిరాజ్‌లు, గౌడన్నలు, రజకులు పూర్తిగా ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేస్తూ, కుల వృత్తులను ఎన్టీపీసీ యాజమాన్యం ప్రోత్సహించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలలో మమేకమై ప్రజాభిప్రాయ సేకరణ తిరిగి చేపట్టాలని అధికారులను కోరారు.

### ఘనంగా గాంధీ వర్ధంతి

చందుర్తి జనవరి 30 ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు, సనుగుల ప్రాథమిక పాఠశాలలో వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, అహింస సత్యాగ్రహం అనే ఆయు దాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన యోదుడు జాతిపిత మహాత్మ గాంధీ అని ప్రధానోపాధ్యాయులు ముఖేష్ అన్నారు,సుమారు రెండువందల ఏల్లు పరిపాలించిన బ్రిటిష్ దాస్య శృంకలాల నుండి భారతీయులు చేసిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించి భారత దేశానికి 15 ఆగస్ట్1947న స్వాతంత్ర్య సిద్దించుటలో గాంధీ చేసిన పోరాటాన్ని ప్రపంచ దేశాలు కొనియాడాయ న్నారు.హింసకు తావివ్వ కూడదని గాంధీజీ అన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొరెప్పు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల

### మేలిమి బంగారం పేరుతో ఘరానా మోసం అమాయకులకు ఎర వేసిన దొంగ

ఎండపల్లి,ప్రభాతవార్త:



తాను తెచ్చిన పౌడర్ తో బంగారం వెండి వస్తువులను మేలిమి చేస్తామని నమ్మించి చోరీకి విఫల యత్నం చేసిన ఘటన గురువారం మండలంలోని పాత గూడూరు గ్రామంలో చోటుచేసుకుంది.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పాత గూడూరు గ్రామంలో వెండి,బంగారు వస్తువులను కడిగి మేలిమి ముత్యం లా చేస్తామని గ్రామానికి చెందిన బౌతు అమ్మాయి అనే మహిళ కు బీహార్ కు చెందిన వ్యక్తి మాయమాటలు చెప్పాడు. అతడు చెప్పిన మాటలను నిజమే అని నమ్మిన ఆ మహిళ మొదటగా తన వెండి,రాగి వస్తువులను కడిగగా తళుక్కున మెరవడం తో మెడల లో పుస్తెల తాడు కూడా మెరుస్తుందని నమ్మ బలికి తీసి ఇవ్వడం తో మేరుగు పెట్టే ప్రయత్నం చేయడంతో అది ముక్కలుగా మారడంతో అనుమానం వచ్చిన మహిళ చివరి నిముషంలో పసిగట్టి దొంగను బంధించి, స్థానికులను పిలిచి పోలీసులకు సమాచారం అందించడతో , పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరిస్తున్నారు.

### చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన సునర్నాని సందీప్ అనే విద్యార్థి ఈనెల 18 న ఆత్మహత్య యత్నానికి పాల్పడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సందీప్ తండ్రి మల్లేష్ తన కుమారుడికి మంచిగా చదువుకొమ్మని బుద్ధి మాటలు చెబుతూ, మందలించడంతో మనస్తా పానికి గురైన సందీప్ ఈనెల 18 న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. దాంతో గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. మృతుడి తండ్రి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### పేరుకే పరిమితమైన ప్రజా పాలన

కొనరావుపేట, ప్రభాతవార్త.

పేరుకే ప్రజా పరిమితమైందని, ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కొనరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గురువారం బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క పథకం సంపూర్ణంగా అమలు చేయలేదని అన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం అమలు చేయకుండా, ఏడాది వ్యవధిలోనే లక్ష 40వేల కోట్ల అప్పు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలు పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు, మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్, నాయకులు గోగు ప్రతాప రెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, ఆరే మహేందర్, శివతేజ రావు, దొంతరవేణి శ్రీనివాస్, గొట్టి లక్ష్మణ్, రమణా రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

### ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేయాలి

జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటుగా, ఉన్నత లక్ష్యాలను చేరేలా మార్గనిర్దేశం చేయాలని జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్, మార్గదర్శకత్వం పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించారు. రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువు సక్రమంగా కొనసాగించడంలో ఏర్పడుతున్న అవరోధాలను అధిగమించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారి భవిష్యత్తుకు అనుగుణంగా వివిధ కోర్సుల పై దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారిని శైలజ, మండల విద్యాధికారి బన్నాజీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఆర్ పి లు, జిల్లాలోని ఉన్నత పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం 15వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇజిఎస్ కూలీల ఖర్చు 4 కోట్ల 30లక్షలు, మెటీరియల్ ఖర్చు 42లక్షల 21వేలు, పిఆర్ డిపార్ట్ మెటీరియల్ 2 కోట్ల 19లక్షలు, కూలీల ఖర్చు 25,137 రూపాయలకు ఆడిట్ నిర్వహించారు. ఇందులో వివిధ రకాలుగా అందరికీ కలిపి 34,191 రూపాయలు రికవరీ చేస్తున్నట్లు డిఆర్డిఓ శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ రామారావు, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ఎపిఓ శ్రీనివాస్, ఎంపిఓ ఆరిఫ్, పిఆర్ ఎఇ అంజయ్య, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ మనోహర్, ఇజిఎస్ ఇసి అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## ఏఎంసీ చైర్మన్ నానమ్మ ద్వాదశ దిన కర్మలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నానమ్మ ఇటీవల మృతిచెందగా ఐలాపూర్ గ్రామంలోని మృతురాలి స్వగృహంలో గురువారం ద్వాదశ దినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కే డి సి సి బి మాజీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్, శశిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతి మరువని మహానేత మహాత్మా గాంధీ

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



సూర్యచంద్రులు ఉన్నంత వరకు జాతి మరువని మహానేత మహాత్మగాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజాం, ఉపాధ్యక్షులు నయీమ్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కిష్టగౌడ్, లక్ష్మి నారాయణ, మేకల నర్సయ్య, నే ముర భూమయ్య, పసుల కృష్ణ ప్రసాద్, అయిండ్ల గణేష్, న్యామతాబాద్ రాకేష్, తునికి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సైకాలజిస్ట్ భూమేష్, కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ హరి ప్రియ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. భూమేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర, వారు చేసిన స్వాతంత్ర యోధ పోరాటాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఉపన్యాస పోటీలు చేపట్టి, పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిధులచే బహుమతులు ప్రధానం చేశారు. యువజన వాలంటీర్ మారంగ గణేష్ మరియు వేణు , నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్ :

మండలం చిన్న రాత్ పల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గురువారం రాజశేఖర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు పరామర్శించారు అనంతరం ఆయన కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపిన తెలిపారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి, లు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం బహుమతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బహుమతి ప్రధానోత్స వ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు, క్రమశిక్షణకు మారుపేరు సరస్వతీ శిశుమందిర్ అని, విద్యార్థులు కష్టపడి సమయపాలన పాటించి ఉన్నత విద్యాభ్యాసం పొందేలా భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండేలా ఎల్లప్పుడూ కష్టపడి చదవాలని సూచించడం జరిగింది. అనంతరం పాఠశాల నిర్వాహకులు కమిషనర్ తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, ప్రబంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, పాఠశాల కరస్పాండెంట్ కోశాధికారి నీలి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొండబత్తిని అమర్నాథ్, ప్రబంధ కారిణి సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మరమ్మతుకు రూ.3 లక్షల 50 వేలు,రత్నాల పల్లె గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మరమ్మతుకు రూ.4 లక్షల 50 వేలు, మన్నెగూడెం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ మరమ్మత్తులకు రూ. 1 లక్ష 50 వేలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్డీఎఫ్ 202324) మొత్తం 9 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది.. అడగగానే పాఠశాల పరిధిలో మరమ్మత్తులకు, అంగన్వాడి సెంటర్ మరమ్మతులకు విడుదలకు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 4 లక్షల 75 వేల విలువగల మూడు ఎల్ ఓ సి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

భీమారం /మేడిపల్లి, ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన ఎన్. లక్ష్మికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల 50 వేలు,గోవిందారం గ్రామానికి చెందిన పి. వెంకటేష్ కు 1 లక్ష 75 వేలు, మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఏ. నాగేంద్ర కి 50 వేలు రూపాయలు మంజూరి చేయించారు.

## రైతులు సాగు చేస్తున్న పంటల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సంగెం, కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకీన్ పూర్ గ్రామాల్లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తల బృందం గురువారం పర్యటించి రైతులు సాగు చేస్తున్న పంట పొలాలను క్షేత్ర సందర్శనలో భాగంగా పరిశీలించారు. వరిలో మొగి పురుగు నివారణకు కార్బోఫ్ హైడ్రో క్లోరైడ్ ఎకరానికి 400గ్రాములు అగ్గి తెగులు నివారణకు ఇసొప్రొథియోలిన్ 300 మిల్లీ లీటరు 180 నుండి 200లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. సిఫారసు చేసిన నత్రజని ఎరువులను సమపాళ్ళలోమూడు దఫాలుగా వేసుకోవాలని, వరిలో జింక్ లోపానికి 2 గ్రా. జింక్ సల్ఫేట్ను నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. సల్ఫైడ్ దుష్ప్రభావాన్ని తగ్గించడానికి మొక్క వేర్లకు గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి మళ్ళీ నీరు అందివ్వాలని, కాంప్లెక్స్, అమ్మోనియం సల్ఫేట్ లాంటి ఎరువులను వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాస్త్రవేత్తలు డా.బి. శ్రీనివాస్ , డా. బలరాం, డా. పి. రవి, శ్రీమతి ఆర్. నాగమణి మండల వ్యవసాయ అధికారి, నరేష్ ఏఈఓ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.






## బీడీ పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని రద్దుచేసి కార్మికుల ఉపాధిని కాపాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్. బాలరాజు సుతారి రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్ నందు పద్మశాలి సంఘ భవన్ లో గురువారం రోజున ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని 14 రాష్ట్రాలలో బీడీ కార్మికులు ఉపాధి పొందుతు ప్రభుత్వాలకు అనేక రకాల పన్నులు చెల్లిస్తున్న బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని రద్దు చేయాలన్నారు. కార్మికుల వేతనాలు తక్కువ చెల్లిస్తున్న రాష్ట్రాలకు ఈ బీడీ పరిశ్రమలు తరలిపోకుండా దేశంలో ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలన్నారు. బీడీ పరిశ్రమపై ఒక పైసా బడ్జెట్ కేటాయించని కేంద్ర ప్రభుత్వం ఈ బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని పెంచే విధానం వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈపీఎఫ్ సంస్థలో బీడీ కార్మికులకు కనీస పెన్షన్ కేవలం 1000 రూపాయల లోపే ఉందని దానిని 5000 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి పెంచాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాములు జాతీయ కార్మిక సంఘం నేతలు కలిసి సూచించాయన్నారు. లేనియెడల ఈ బడ్జెట్ సమావేశాలలో చలో ఢిల్లీ పార్లమెంట్ నిర్వహిస్తామని అందుకై కార్మికులు సమాయత్తం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్లు కట్టించి వాళ్ళన్నారు ఈఎస్ఐ ఆస్పత్రిని ప్రతి జిల్లాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ విలాస్ టీ సమ్మయ్య బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నేతలు ఎండి ముక్రం, బి. గోవర్ధన్, కడారి రాములు, ఎండి మోలానా, చెన్న విశ్వనాథం, మునుగురి హనుమంతు,తోట బిక్షపతి,కొక్కుల శాంత, ఎండి.ఉస్మాన్,ఎన్నం రాధా,కెవి అనసూయ, కే.గోదావరి,ఆదే రంగారెడ్డి,అయ్యవారి లక్ష్మణ్,ఏ. భూమేష్,కిరణ్,ఏ.వేణు, అందె వంశీకృష్ణ,సాంబార్ మహేష్, సదానందం గౌడ్, బి.జ్యోతి, వెన్న మహేష్, ఎండి.ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు

కోరుట్ల, ప్రభాతవార్త:

సిపిఐ, సిపిఎం రాష్ట్ర మహాసభలు విజయవంతం అవ్వడానికి అమాయక ప్రజలను మోసం చేయడం సరికాదని మాజీ కౌన్సిలర్ మాదవే నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల అదు పెట్టుకొని పెన్షన్ ఇప్పిస్తామని అప్లికేషన్ పెట్టుకోండి అని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అమాయక ప్రజలని ఇటు కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం రెండు పార్టీలు మోసం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామసభలు, వార్డు సభలు పెట్టి ఇప్పటికి ఎవరికి రేషన్ కార్డు ఇచ్చింది లేదు, ఏ పథకం కూడా విడుదల చేయలేరన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన నీరజ

భీమారం, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ భీమారం మండలానికి ఎంపీడీవోను కేటాయించారు. నూతనంగా ఏర్పడ్డ భీమారం మండలానికి ప్రప్రథమ ఎంపీడీఓ గా నీరజ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమారం మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలంతా సహకరించాలని కోరారు. నూతనంగా ఏర్పడ్డ మండలానికి ప్రప్రథమ ఎంపీడీవో గా జాయిన్ కావడం ఆనందంగా ఉందన్నారు. మండల ప్రజలు భీమారం మండలానికి ఎంపీడీవోను కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నెలరోజుల్లో నిర్వహించనున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను సర్వసన్నద్ధం చేయాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులనుద్దేశించి నోడల్ అధికారి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పొందిన ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని, విద్యార్థుల అభ్యసన తీరును గురించి తల్లిదండ్రులతో తరచుగా మాట్లాడాలని, క్రమం తప్పకుండా పరీక్షలను నిర్వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని నారాయణ అన్నారు. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాను ముందువరుసలో నిలపాలి అన్నారు. కార్యక్రమం లో జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, రాష్ట్రకౌన్సిలర్ కాశవేణి శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి. రచన, నాయకులు బి. శ్రీహరి, వి. రమేష్ , డి. శ్రీకాంత్ , బి. భాస్కర్ , ఎం. సుమన్ , సి. హెచ్. నర్సింగం, మహేష్ , మహిళా కార్య దర్శులు సమీనాకౌసర్,ఎస్. సునిత, ఎం. శ్రీలత, జె. మాధవి, బి. దేవస్వరూప పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం

రాయికల్ ప్రభాతవార్త :



సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని సవినయంగా ప్రారిస్తూ రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ పాక్షన పట్టణంలోని మహాత్మ గాంధీ గారి విగ్రహానికి వినవి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ , తిలీది మాజీ ఛైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు ,మండల మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,మాజీ కౌన్సిలర్లు మారం పెల్లి సాయికుమార్, కన్నక మహేందర్ ,మండల సమన్వయ సమితి సభ్యులు సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మాజీ లీశిగిదిలు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్సీ విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను, మండల బీఆర్ఎస్ నాయకులు లక్ష్మి ,ఆడెపు కృష్ణ , రొట్టే శ్రీనివాస్, డా రఘునాధ్, చంద్రకంటి రవి, కోల కుమార్, శివనీతి గంగారెడ్డి, రాంచంద్రం, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కి హిందూ సంఘం నాయకులు వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో గల సర్వేనెంబర్ 241 భూమిలో అక్రమంగా ఓ ప్రార్థన మందిరాన్ని నిర్మించి అందులో ప్రతిరోజు ప్రార్థనలు అన్యమతం ప్రచారం చేస్తూ అక్కడున్న ప్రజలకి మతమార్పిడిలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అక్రమంగా కట్టినటువంటి ప్రార్థన మందిరాన్ని ని తొలగించాలని హిందూ సంఘాల నాయకులు జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ సహ కార్యదర్శి గాజోజు సంతోష్ హిందూ వాహిని రాష్ట్ర సంపర్క ప్రముక్ వేముల సంతోష్ ఇటునేని రమేష్ రాగిల్ల సత్యనారాయణ గంగాధర్ రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ మాజీ కౌన్సిలర్ కొత్తకొండ అంజయ్య గౌడ్ మృతి పట్ల గురువారం మాజీ మంత్రివర్యులు జి.రాజేశం గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లేడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. సౌజన్య ఆధ్వర్యంలో కుష్టువ్యాధిని గురించి అవగాహన సదస్సు గురువారం రోజున నిర్వహించారు దీనిలో భాగంగా సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా నొప్పి కలిగించినపుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి తీసుకెళ్ళి డాక్టర్ను సంప్రదించాలన్నారు వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత "మహాత్మా గాంధీ గారి" వర్ధంతి సందర్భంగా వారికి జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో కలెక్టరేట్ అన్ని శాఖల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బి ,ఎస్ లత గౌతమ్ రెడ్డి కలసి రెండు నిమిషాలు మోనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టరేట్ అన్ని శాఖల అధికారులు,సిబ్బంది ,పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కొత్తకొండ అంజయ్య జగిత్యాల ప్రభుత్వ ఓప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్తితినీ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట పట్టణ నాయకులు, తదితరులు ఉన్నారు. అలాగే జగిత్యాల పట్టణ శంకులపల్లి కి చెందిన నీలి తిరుపతి ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

# జగిత్యాల వార్త

## నాణ్యమైన విద్యకై చేరండి

– వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

రాయికల్ ప్రభాతవార్త :



కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల అధ్యాపక బృందం అడ్మిషన్ క్యాంపెనింగ్ లో భాగంగా రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టీఎస్ మోడల్ స్కూల్ రాయికల్లో డిగ్రీ కాలేజీ దర్శించండి చేరండి అనే నినాదానంతో విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులు ఫ్యాకల్టీ గురించి వివరించారు . ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ విద్య పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ పి రాజు, జువాలజీ విభాగం సాయి మధు కర్, రసాయన శాస్త్ర విభాగం గోవర్ధన్, కామర్స్ విభాగం కందుకూరి శ్రీనివాస్,ఎకనామిక్స్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి స్పర్శ అవగాహన ప్రోగ్రాం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్లో కుష్టు వ్యాధి స్పర్శ అవగాహన ప్రోగ్రాం నిర్వహించినట్టు డాక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 రోజులు ప్రతి గ్రామంలో కుష్టు వ్యాధి చికిత్సలు ఆరోగ్య చెకప్ లు పైన ప్రతిజ్ఞ చేయించి స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించలని అలాంటి వారికి ఉచితంగా మందులు అందజేయాలని వారి చికిత్సకు కావాల్సిన తగు సూచనలు సలహాలు ఇవ్వాలి అది ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని వ్యాధిగ్రస్తులను గుర్తించాలని తగిన చికిత్స అందించాలని అందరూ వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించాలని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ప్రతి గ్రామంలో తుచ తప్పకుండా నిర్వహించి వ్యాధికి సంబంధించిన అవగాహన కల్పించడంలో ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడు ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధా, సి హెచ్ ఓ కుద్దూస్, హెచ్ ఎస్ కిషోర్ పవార్, హెచ్ వి తార, ఎం ఎల్ హెచ్ పి శిరీష, ప్రభు కిరణ్, ఏఎన్ఎంలు కళావతి, లక్ష్మీ ,దీవెన శారద ,కవిత ,అరుణ ,నీరజ, ఆశాస్ రమ, తిరుమల, లలిత, రజిత, విద్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురు వారం మంచినీళ్ల భావి వద్ద గాంధీ విగ్రహానికి ,సీనియర్ సిటిజెన్ల, పెన్షనర్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గాలను అచరిద్దామన్నారు .వారి సిద్ధాంతాల బాటలో కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,డాక్టర్ రాజ్ గోపాల్ చారి,డాక్టర్ టి.గంగారాం,సంగని చంద్రశేఖర్,రాగిల్ల నారాయణ,గుగ్గిల్ల ప్రభాకర్, దేవేందర్ రావు, నారాయణ, కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ, సింగం పద్మ,సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బుద్ధ విహారాలు (మందిరాలు) బౌద్ధులకే అప్పగించండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



భారతదేశంలో ఉన్న అన్ని కులాలను మతాలను గౌరవిస్తున్న మన భారతదేశం అటువంటి భారత దేశంలో బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానం పొందిన బోధి వృక్షం బుద్ధ విహారాలు (మందిరాల) వద్ద బౌద్ధ బిక్షులకు అన్యాయం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీ టి బౌద్ధ టెంపుల్ 1949 చట్టం చేసి బౌద్ధ వృక్షం వద్ద హిందువులను సభ్యులుగా చేసిన్నాయి మనదేశంలో ఉన్న అన్ని మతాల దేవాలయాల్లో ఆ మతలకు సంబంధించిన వ్యక్తులె ఉన్నారు కానీ.బౌద్ధ వృక్షం వద్ద బౌద్ధులు లేకుండా చేస్తున్నారని బౌద్ధులకు అన్యాయం జరుగుతోందని తక్షణమే ఆ బిటి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న బౌద్ధ బిక్షులు బీహార్ నలంద బుద్ధగయ నుండి వచ్చిన బంతే సత్య బోధి, బుద్ధ రతన్ గురువారం మెట్టుపల్లి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో నవయన్ బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ జేఏసీ కోరుట్ల నియోజకవర్గ సభ్యులు దయ రఘు , గోరుమంతుల సురేందర్, బర్ల సాయన్న, నిరటి రాజేందర్, సోమిడి శ్యామ్, కుర్మదేవయ్య, అంబటి రాజేందర్, పుల్ల కృష్ణ గౌడ్, భూరం దిలీప్ పాల్గొన్నారు..

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు మరియు కృష్ణారావు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ వర్ధంతి కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షుడు తిప్పి రెడ్డి అంజిరెడ్డి కర్ణాకర్ రావు ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్ మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ , నాయిని సురేష్ షేక్ వకీల్, ముఖీమ్ ,జాకీర్ ,సూరి దేవులపల్లి శంకర్, మిట్టపల్లి భూమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళ్ళుఅర్పించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన



గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,కోరుట్ల నియోజకవరం ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,తోగిటి నాగరాజు,రాకేష్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



ఆర్యవైశ్య సంఘము ఆద్వర్యం లో గురువారం గాంధి వర్ధంతి వేడుకలను ఆర్యవైశ్య పట్టాన అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారుఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్ల అధ్యక్షులు ల్నిబద్రి హాజరయ్యారు వాసవి హైస్కూల్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం రాంబాబు మాట్లాడుతు సత్య గ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రాన్నిఅందించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘన నివాళి అన్నారు కార్యక్రమంలో ఆర్యవైశ్యకార్యదర్శి ఎల్మీ రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ కోట కిరణ్ చాడ సురేష్ చకినం కేదార్ నాథ్ బండారి శివ చిట్టి మిల్లి శ్రీను స్నాపట్టి అరుణ్ కటకం శంకర్ పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన తిపిరెడ్డి గంగారెడ్డి అనే రైతు మృతిచెందగా.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం గ్రామంలోని మృతుడి స్వగృహంలో కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటుపల్లి ప్రదీప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,చిలివేరి దిలీప్ గౌడ్, కనకట్టు రాజశేఖర్, మగ్గిడి భూమారెడ్డి, మాసం చిన్న రాజం, తిపిరెడ్డి జీవన్ రెడ్డి, గంగారెడ్డి, లింగారెడ్డి, పసుల సుమన్, లక్కం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థ ప్రభుత్వం కళ్ళు తెరవాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి-ప్రభాతవార్త:



అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. మహాత్మాగాంధీ విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం వినతిపత్రం అందచేసి వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మెట్పల్లి పట్టణంలో గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించి, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు చేయని అసమర్ధ ప్రభుత్వం కళ్ళు తెరవాలని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఋణమాఫీ చేయలేదని, రైతు భరోసా సైతం అందచేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలోని గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పదవ విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పది ఫలితాల్లో 10 జి పి ఏ వచ్చేలా విద్యార్థులు కష్టపడాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అలాగే తల్లిదండ్రులు గౌరవప్రదంగా ఉండేలా విద్యార్థులు చదవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పాటశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.






## పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక అభివృద్ధి నిధులు

### హై మాస్ లైట్స్ కు నిధులు మంజూరు

కథలాపూర్ ప్రభాతవార్త జనవరి 30:

కథలాపూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ లలో నూతన హై మాస్ లైట్స్ ఏర్పాటుకు,మోడల్ స్కూల్ హాస్టల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్, దోమ తెరల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్డీఎఫ్ 202324) నుండి 5 లక్షల 40 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది.. గతంలో కథలాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 30 లక్షలు మంజూరు చేయడం జరిగింది..అడగగానే పాఠశాల పరిధిలో నూతన హై మాస్ లైట్స్ ఏర్పాటుకు, మోడల్ స్కూల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడనికి విడుదలకు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిఐని సన్మానించిన బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చిన సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ సిఐ నిరంజన్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల శ్రీకర్ గౌడ్ ధోనికెల నవీన్ సుంకెటీ విజయ్ జుంగుల అనిల్ గౌడ్ బో డ్ల నరేష్. కుడుకల రఘు కలిగోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం లోని డబ్బా గ్రామానికి చెందిన నలుగురు గీత కార్మికులు గుర్తింపు కార్డు కొరకై జగిత్యాల జిల్లా పట్టణంలో దరఖాస్తు చేసు కోగా గురువారం టాపింగ్ టెస్ట్ నిర్వహించాడానికి మెట్ పల్లి ఆప్కారి శాఖ ఎస్సై సందీప్ రావు నేతృత్వంలో డబ్బా గ్రామానికి వచ్చి టాపిం గ్ టెస్ట్ ను నిర్వహించారు. ఆ టెస్టుల్లో నలుగురు గీత కార్మికులు తమ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్ర ్మంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, డబ్బా గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ ఎల్ జాన్సన్, రాము, డబ్బా గీత కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండలం హరిపురం గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వారిలో కాసారపు ఐలయ్య , అటుపల్లి మల్లయ్య తదితరుల కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ చిత్తిరెడ్డి విజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శివశంకర్ నాయకులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జీజీహెచ్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) అభివృద్ధి సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిడియాట్రిక్ వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు, ఓటీ వెనుక వైపున గల లీకేజిలు, ఎస్.ఎన్.సీ.యూలో సీలింగ్ మరమ్మతులు నిర్వహించాలన్నారు. సూపరింటెండెంట్ ఛాంబర్ ప్రక్కన గల రూమ్లలో పైకప్పు మరమ్మత్తు, ఓ.పి గేట్ 1 ముందు నుండి ఎమర్జెన్సీ వార్డు వరకు గల ఖాళీస్థలంను ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు ,సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, అత్యవసర పేషెంట్లను మెరుగైన చికిత్సల కొరకు జీజీహెచ్ నుంచి ఉస్మానియా / గాంధీ ఆసుపత్రికి తరలింపు కొరకు అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాటు అంశాలపై చర్చించారు. క్లీనింగ్, ఇతర పనులు సంబంధిత శాఖల అధికారులతో చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య అధికారి రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం స్వాతంత్ర్య సమర యోధులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల ఉన్నతాధికారులు రెండు నిమిషాల పాటు మోనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం వారు పోరాడిన తీరు, సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ కాలేజీలో సిపిఆర్ పై అవగాహన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




పట్టణంలోని వికాస్ డిగ్రీ మరియు పీజీ కాలేజీ లో నేషనల్ సర్వీస్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ మెడి కవర్ హాస్పిటల్ వారి సౌజన్యం తో విద్యార్థిని , విద్యార్థులకు వారిచే ఒక వ్యక్తికి కార్డియాక్ అటాక్ అయిన ప్పుడు ఎలా స్పందించాలో డాక్టర్ మహేష్ సిపిఆర్ పైన అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కార్డియాక్ అటాక్ అయినప్పుడు చేయాల్సిన ఫస్ట్ ఎయిడ్ ప్రాక్టికల్ గా చేయించారు.ఈ కార్యక్రమంలో వికాస్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ గుగ్గిళ్ల జగన్ గౌడ్ , పి జి కాలేజీ ప్రిన్సిపల్ మోతె తిరుపతిరెడ్డి , ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ బి మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర స్వేచ్ఛ వాతావరణం కల్పించిన మహనీయులు బాపూజీ గాంధీ అని అన్నారు. బ్రిటిష్ సైన్యాన్ని అహింసా, సత్యాగ్రహం , ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాల ద్వారా భారతదేశం నుండి తరిమికొట్టడం జరిగిందన్నారు. అహింసా పరమాధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి బాలరాజ్, మధు, రవికుమార్ నాయకులు పాల్గొన్నారు



## గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఇచ్చి మోసం చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు గురువారము గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందజేశారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ అధ్యక్షతన గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహ ఎదుట నిరసన వ్యక్తం చేసి, గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జాతిపితకు కాంగ్రెస్ నాయకుల నివాళి

ప్రభాతవార్త , ఇల్లంతకుంట:

మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు . మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ మాహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .శాంతి స్థాపనకు దేశ ప్రజలను ఏకం చేసిన గొప్ప వ్యక్తి గాంధీ అన్నారు . ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు రాజేశం, సురేందర్ రెడ్డి, రజినీకాంత్, ముజాఫర్, బాలయ్య , పట్టణ అధ్యక్షులు మామిడి నరేష్, జమాల్ పాల్గొన్నారు .

## జాతిపిత మహాత్మా కు ఘన నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమ పోరాటంలో సత్యం, అహింస ద్వారా శాంతియుత మార్గం అనుసరించి మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. నేడు ప్రపంచ దేశాలు గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య విట్టల్, నాయకులు శంకర్, బంగ్లా రాజు గౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, బాలకృష్ణ, జంగం రాజులు, కాశీ రాములు, ఏదుల్, రాజశేఖర్, చంద్రం గౌడ్ లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి వేడుకలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## బాపూజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న మాహాత్మాగాంధీ విగ్ర హానికి గురువారం వినతిపత్రం అంద జేశారు. అనంతరం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వేణు మాట్లాడుతూ 420 హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సూచించారు .ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు . ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి , గొడిశెల జితేందర్ గౌడ్ , సిద్ధం శ్రీనివాస్ , నాయకులు మీసరగండ్ల అనిల్ , కొయ్యడ భాస్కర్ , పట్నం శ్రీనివాస్ , సావనపెల్లి అనిల్ , పట్టణ అధ్యక్షులు రఘు , రాగటి రమేష్, చందన్ , కొమురయ్య,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,అంతగిరి భాస్కర్ , బెజ్జంకి శ్రీనివాస్ , కేశవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలములోని ఆయా గ్రామాల్లో చనిపోయిన కుటుంబాలకు బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి గురువారం బియ్యం అందించారు . రహీంఖాన్‌పేట గ్రామంలో పర్శ రాములు,చుక్క రాజయ్యా , పెద్ద లింగాపూర్‌లో కూర సత్తయ్య, పొత్తూర్ లో రాగటి రాజేశ్వరి హఠాన్మరణం చెందడముతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీల బియ్యం అందించారు . ఈ సహాయ కార్యక్రమంలో చుక్క రమేష్, చుక్క ఎల్లయ్య, జెట్టి కనకయ్య కమటం పరుశురాం, వరాల రాజు, గుండ పర్శరాం,తొత్తుల కొమురయ్య, చుక్క మల్లయ్య, చుక్క ఎల్లయ్య పాలొన్నారు .

## ఘనంగా నేత్ర వైద్య కేంద్ర వార్షికోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య కేంద్ర వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. రెండవ వార్షికోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు ఏళ్లుగా పరీక్ష కేంద్రం నందు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఎస్సై శ్రీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, ఎల్వి ప్రసాద్ నిర్వాహకులు మణెమ్మ, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ నిఖిల్, శరత్, క్లినికల్ ఇంచార్జ్ భార్గవి, రవళి, విజన్ టెక్నీషియన్ రాజ్ కుమార్, నాగరాజు, బాలకృష్ణ, రాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్స వంలో భాగంగా గురువారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విద్యార్థులకు అనుభవ పూర్వక శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్ పాత్ లు, స్పీడ్ బ్రేకర్స్, నో ఎంట్రీ, వన్ వే నీ గురించి వివరించే చిత్రాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులను బ్యాచ్ ల వారీగా ఈ పార్కు కు తీసుకొచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉచితంగా ఇక్కడకు తీసుకురావాలన్నారు. దీంతో రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో విద్యార్థులకు తెలుస్తుందన్నారు.



ఈ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన పార్కులో తెలుసుకున్న విషయాలను ఆచరించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాధాన్యతను ఇళ్లకు వెళ్లి తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మండలాల్లోని ప్రతి పాఠశాల విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడకు తీసుకొస్తే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత విషయాలు తెలుస్తాయన్నారు. పాఠశాల నుంచి బస్సులో తీసుకొచ్చి.. మళ్లీ బస్సులో నే వారి పాఠశాల వద్ద దించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ పురుషోత్తం, డీటీఓ చక్రవర్తి శ్రీకాంత్, డీఈఓ జనార్ధన్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, ఎంవీఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ , మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

### - రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి... ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. చందర్ అధ్యక్షతన గురవారం ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ... రామగుండంలో ఎన్టీపీసీ ఉత్పత్తి నుండి ఇప్పటికే వెలువడుతున్న కాలుష్యంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయుతే సోలార్ ద్వారా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సిలో బిజేపి నుండి బల్మూరి అమరేందర్ రావు , న్యూడెమాక్రసి ఈ.నరేష్, బిఎస్పి ఇరికిల్ల శంకరయ్య, టి.డి.పి దామెదర్ రెడ్డి న్యూ ఇండియా పార్టి జె.వి.రాజు , మాస్ లైన్ జూపాక శ్రీనివాస్, తోకల రమేష్ పర్యావరణ పరిరక్షణ వేదిక ఉమ మహేశ్వర్ రావు , మేకల శ్రీధర్ ,మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ ,నాయకులు నారాయణదాసు మారుతి ,బుర్ర శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ఐఎన్‌టియూసి నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ఐఎన్టీయూసీ నాయకులు శ్రీపాదభవన్‌లో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడంలో భాగంగా దావోస్ సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి లక్ష 79 వేల కోట్ల రూపాయలను పెట్టుబడులుగా తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న తెలంగాణ ఐటీ భారీ పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్ది ల్ల శ్రీధర్ బాబు గురువారం సెంటినరీ కాలనీకి వచ్చిన సందర్భంగా ఐఎన్టియుసి శ్రీపాద భవన్ లో ఐ ఎన్ టి సి నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి పూల బొకేతో సన్మానించారు. అనంతరం సింగరేణి కార్మికుల సమస్యలు,పలు విషయాలపై మంత్రితో చర్చించారు. ఈ కార్య క్రమంలో ఐ ఎన్ టి యూ సి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ సెక్రెటరీ ఎ.రామారావు, ఆర్ జి త్రి ,ఏపీఏ బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను,మల్లిక, ఏపీఎ జిఎం కమిటీ మెంబర్ కె.సాయి కృష్ణ, మడ్డి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అలంకారప్రాయంగా మంచినీటి ట్యాంకులు

### -ఉల్లంపల్లి గ్రామంలో నెలల తరబడి నిరుపయోగంగానే

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం పేరుతో నిర్మాణం అయిన మంచినీటి మినీ వాటర్ ట్యాంకు గత కొన్ని నెలలుగా ఉపయోగంలో లేకుండా నిరుపయోగంగా ఉన్న దృశ్యం బుధవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. నిర్మాణ సమయంలో వేలాది రూపాయలు వెచ్చించి అప్పనంగా ప్రజాసొమ్మును వృధా చేసి బిల్లుల పేరుతో జేబులు నింపుకొని వదిలి వేసింది ఎవరు అని గ్రామస్తులు ప్రశ్నించడం గమనార్హం. రానున్న వేసవి కాలం దృష్ట్యా మినీ వాటర్ ట్యాంకుల పనితీరు మెరుగు పరచాలని వెంటనే వాడకంలోకి తీసుకురావాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి చొరవ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న అన్ని వాటర్ ట్యాంకులు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఉల్లంపల్లి గ్రామంతో బాటు మండలంలో చాలా గ్రామాల్లో కూడా మినీ వాటర్ ట్యాంకుల పనితీరు ఇలానే కనిపిస్తుంది.

# ఖనిలో మంత్రి పర్యటన

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో గురువారం రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రికి చికిత్స పొంది కొలుకున్న బొంతల రాజేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కోట రవి ని పరామర్శించారు. కోట రవి తండ్రి కోట రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా రవి కుటుంబ సభ్యులను కలిసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముందుగా గోదావరిఖని గాంధీ చౌరస్తా లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు ఉన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుంది

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పులిశెట్టి రాజన్న కొంతకాలం క్రితం ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి, అనారోగ్యంతో అక్కడే మృతిచెందగా గల్ఫ్ పాలసీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రూ 5 లక్షల విలువ చేసే ప్రొసీడింగ్ కాపీని గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మృతిని భార్య లక్ష్మికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, రాందేని మొగిలి, గంగాధర్, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి..

## బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి..

## పచ్చునూర్ లో గాంధీ వర్ధంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మానకొండూర్ మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజీరెడ్డి



ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి ఆగస్టు 15 1947 సంవత్సరంలో మన దేశానికి స్వాతంత్రం సిద్ధింప చేశారన్నారు. అహింసా శాంతియుత సత్యాగ్రహం అని ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపు మధుసూదన్ రెడ్డి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, కనుకుంట్ల ఆంజనేయులు, మడ్డి రాకేష్, కూరాకుల రాజు, ఉయ్యాల శశిధర్,బండి కొమురయ్య, నీలం రాజయ్య, పిన్నింటి మోహన్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, ముత్తునూరి.కొమరయ్య, ననవేని భూమయ్య, నన్నవేని కొమురయ్య, ఎడ్ల సంజీవ్, కొమ్మగల్ల ప్రశాంత్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నిత్యం విధుల్లో నిమగ్నమయ్యే ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని



కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇటీవల పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మృతి చెందగా.. గురువారం సంతాప సభను జెడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టం (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్.. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఈతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లునూరు లో మంత్రి దుద్దిళ్లకు ఘనస్వాగతం.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి చేరుకున్న తరువాత తొలిసారిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అల్గునూరు చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువా కప్పి పూలమొక్క అందజేశారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి,బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, దుర్గాప్రసాద్, పోరండ్ల లక్ష్మారెడ్డి, నేరెళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

కరీంనగర్,ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం



నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్(రెవెన్యూ), జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థుల క్షేత్రపర్యటన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 150 మంది 1 వ తరగతి నుండి 3 వ తరగతి చదువుతున్న విద్యార్థులు జగిత్యాల జిల్లా కొండగట్టు లోని బృందావనానికి క్షేత్ర పర్యటనకు గురువారం వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు ప్రకృతి తో మమేకమై, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. నిత్యం చదువుతో నిమగ్నమై ఉండే విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించి, మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం క్షేత్ర పర్యటనలకు పంపిస్తామని, ఇటువంటి పర్యటనల వల్ల విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బి టి ఎఫ్ ) క్యాలెండర్ ఆవిష్కరణ....

తిమ్మాపూర్, ప్రభాతర్త

కరీంనగర్ జిల్లా బహుజన టీచర్స్ ఫెడరేషన్ 2025 క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి సీ. హెచ్ జనార్దన్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు, కన్నం అశోక్, జిల్లా కార్యదర్శి అంగడి శ్రీనివాస్, మానుపాటి రాజయ్య, దేవశంకర్, బిజిలి




కనకయ్య, కొత్తూరు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు




# గాంధీ విగ్రహానికి వినతి.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 420 రోజులు గడిచిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బి ఆర్



ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిరసనలు తెలిపారు. తిమ్మాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్ ఆధ్వర్యంలో మండలం లోని మహాత్మా నగర్ గ్రామం లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని వినతి పత్రం అందజేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏక్షు, పాశం అశోక్ రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్ కొండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చవలసిందె

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివిఆర్

మానకొండూరు, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు 420, ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చవలసిందేనని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ.. నేటితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుతున్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు పూర్తి చేయలేదని నిరసనగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అబద్ధాల హామీలతో గద్దెలకి నేడు ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ దొంగ హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లయ్య, పిట్టల మధు, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కాసం బ్రహ్మారెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, పున్నం మల్లయ్య, బోడ రాజశేఖర్, బాలెంకి మల్లేశం, ఎల్పుగొండ లింగయ్య, రాచకట్ల వెంకటస్వామి, పిండి సందీప్, అనవేణి రాజు, ఇసుకుల్ల ఆంజనేయులు, కొండ్ర వెంకటస్వామి, మల్లం లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ఉధృతమైన జర్నలిస్టుల నిరసన.. రాస్తారోకో..

### మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు నాలుగో రోజు ఉధృతంగా మారింది. హుజురాబాద్ జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులతో ప్రెస్‌క్లబ్ నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా, సారధిగా నిలచే జర్నలిస్టుల సమస్యలే పరిష్కరించకుంటే ప్రజా ప్రభుత్వామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల కష్టాలు ఎలా తీరుస్తుందని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్ల స్థలాలో జర్నలిస్టులు లక్షలు వెచ్చించి గృహ నిర్మాణాలు చేసుకున్నారని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు చొరవ తీసుకుని వాటిని పూర్తి స్థాయిలో వారికి కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారు చేపట్టే నిరసనలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు తెలిపారు. అనంతరం జమ్మికుంట రోడ్డులో గల మహాత్మగాంధీ విగ్రహానికి జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్‌లు కాయిత రాములు, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సూద్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ తాజా మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, ప్రజా సంఘాల నాయకులు వెల్పుల ప్రభాకర్, మార్త రవి, మారపల్లి సుశీల, రమాదేవి, ముత్యం రాజు, తాళ్లపెల్లి శ్రీనివాస్, రాజు, లక్ష్మిలతో పాటు పలువురు ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వేల గొంతులు

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ

*శంకరపట్నం, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు



ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రతి మండలం నుంచి ప్రతి మాదిగ బిడ్డలు ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేసి మాదిగల రుణం తీర్చుకోవాలని ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలించాలని మండల మండల ఇన్చార్జిగా కోడూరి మహేష్ మాదిగ ను నియమించినట్లు, జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల మండల నాయకులు ఆరేపల్లి తిరుపతి, చల్లూరి రాజేందర్, కలకోట సమ్మయ్య, కొండ్రా రాజయ్య, బొజ్జ రవి,బొజ్జ సుధాకర్,సముద్రాల సంపత్, ఆడెపు నరసయ్య మేకల కుమార్, శనిగారపు రాజు, కనుకుట్ల సంపత్, సముద్రాల రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఋణపడి ఉంటాం..

### కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత దళిత బంధు పథకం ద్వారా ఎంపకైన వారి అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బులను తక్షణమే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, జారీ చేసిన ఉత్తర్వులను దళిత బంధు సాధనసమితి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కొలుగూరి సురేష్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఎన్నో శాంతియుత మార్గాల ద్వారా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో, హుజురాబాద్‌లో రెండో విడుత దళితబంధు నిధులు లబ్దిదారుల ఖాతాల్లో ఉన్నాయో ఫ్రీజింగ్ ఎత్తివేసినట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులకు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, రాష్ట్ర మంత్రి మండలికి ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దళితబంధు నిధులు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేసారో, అదేవిధంగా ఖాతాలో ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా చివరి దళితబంధు లబ్దిదారుడికి సైతం న్యాయం జరిగే వరకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని సురేష్ అన్నారు. ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని, లబ్దిదారులకు మంజూరైన డబ్బులను జిల్లా కలెక్టర్ వారికి పూర్తిగా అందించేలా న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు. గ్రౌండింగ్ చేసి తక్షణమే ప్రారంభించి, ప్రతి చివరి లబ్దిదారునికి మంజూరు చేసే వరు సాధన సమితి బాధ్యత వహిస్తుందన్నారు. దళితుల జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధన సమితితో పాటు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో దళితబంధు విజయోత్సవ సభ ఏర్పాటు చేసి నాయకులను సత్కరించుకుంటామని వారు తెలిపారు. దళితబంధు సాధన సమితికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్, దర్శనాలు శ్రీనివాస్, నాయకులు నరేష్, ఆకాష్, భిక్షపతి, ఉదయ్, రమేష్, రీటా సరిత, అరుణ, సౌజన్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

*శంకరపట్నం, ప్రభాతవార్త*



శంకపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ నేరాల బారీన పడకుండా ఉండవచ్చు

### - చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు

### - కొనరావుపేటలో పోలీస్ మీ కోసం కార్యక్రమం

*కొనరావుపేట, ప్రభాతవార్త.*

పెరుగుతున్న ఆధునిక సాంకేతికకు అనుగుణంగా సైబర్ మోసాలు రోజుకో కొత్త తరహాలో జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే వాటి భారీన పడకుండా ఉండవచ్చని చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కొనరావుపేట మండల కేంద్రంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, అలా చేస్తే మీ ముబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్ల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతివాహనదారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

*వేములవాడ, ప్రభాతవార్త.*

ఫిబ్రవరి 26న వేములవాడలో జరిగే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గురువారం ఉదయం ఆలయ పార్కింగ్ స్థలాన్ని బ్లేడ్ ట్రాక్టర్స్ సహాయంతో చదును చేశారు. ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గుడిలో మహాశివరాత్రి జాతర జరుగుతుంది. అధిక సంఖ్యలో భక్తులు రానున్న తరుణంలో పక్కాగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నిత్యం ఈవో కె.వినోద్ రెడ్డి ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఆలయ గోపురాలు, గోడలకు పెయింటింగ్స్ పూర్తి చేస్తున్నారు. సిసి కెమరాలు, స్మార్ట్ టివిలు, తాగునీరు, లైటింగ్ సిస్టం, క్యూలైన్ల వద్ద ఫ్యాన్స్ మరమ్మత్తులు చేయిస్తున్నారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి జాతర పర్వదినం నేపథ్యంలో ఆలయంతోపాటు పరిసరా ప్రాంతాలను సైతం శుభ్రం చేస్తూ సుందరీకరిస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సామాన్య భక్తులకు సైతం శ్రీఘంగా దర్శనమయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారు.





# పంట పొలాలు తడిస్తేనే నా కడుపు నిండినంత సంతోషం

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రభాతవార్త,కాల్వ శ్రీరాంపూర్:



రైతుల పంట పొలాలు సమృద్ధిగా తడిస్తేనే నా కడుపు నిండినంత సంతోషం కలుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు అన్నారు గురువారం కాంగ్రెస్ . పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టేలాండ్ ప్రాంతాలకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది ప్రభుత్వం కూడా పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సానుకూలంగా ఉంది.కాల్వ శ్రీరాంపూర్ హుస్సేన్ మియా వాగుకు నిరంతరం సాగునీరు అందిస్తాను అన్నారు. అదేవిధంగా పెద్దపెల్లి బస్సు డిపో ఏర్పాటుకు సహకరించిన సి ఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెద్దపల్లి లో 50 పడకల ఆసుపత్రి ని 100 పడకలు చేయడం జరిగింది అన్నారు.ఎం.ఆర్.ఐ, ఇతర సేవలు త్వరలో ఈ ఆసుపత్రి లో జరుగుతాయి అన్నారు.కాల్వశ్రీరాంపూర్ నుంచి పొత్కపల్లి ,గుంపుల,తనుగుల రోడ్ పనులకు నిధులు మంజూరు కాగా పనులు నడుస్తున్నాయి అన్నారు. వెన్నంపల్లి రింగ్ రోడ్డుకు 7 కోట్లు మంజూరు చేశానని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. హుస్సేన్ మియా వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు నాతోపాటు సారయ్య గౌడ్ కూడా అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ లో గతంలో 30 పడకల ఆసుపత్రి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు పడకలుగా మారిందని ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకు పోయానని త్వరలో 30 పడకల ఆసుపత్రి అవుతుంది అన్నారు. కిష్టంపేట లో మానేరు పై బ్రిడ్జి కట్టేందుకు కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని, బ్రిడ్జి మంజూరుకు నిధులు తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మానేరులో గుంటి మడుగు లో చెక్ డ్యామ్ కట్టాలని రైతుల ఆకాంక్షను గత 30 ఏళ్లుగా చూస్తున్నానని, అప్పటి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి గుంటిమడుగు ఎత్తిపోతల పథకం కు నిధులు మంజూరి చేయించే దశలోనే అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అడ్డుపడ్డాడని ఈద శంకరన్నే నాకు స్వయంగా చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గుంటి మడుగు ప్రాజెక్టు కోసం తప్పకుండా కృషి చేస్తాను అన్నారు. 14 రోజులు 280 కిలోమీటర్లు ఈ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం 13 నెలలోనే 1000 కోట్ల నిధులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకు రావడం జరిగింది అన్నారు. కార్యకర్తలు ఒక్కతాటిపై ఉండి కాంగ్రెస్ పెట్టిన పలు పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువురామచంద్రారెడ్డి మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి, ఈర్ల స్వరూప మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,, సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,లీదీ మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి,బంగారి రమేష్, సోనాయిటెంకం శివ, సునీల్ రావు,మాదాసు సతీష్ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఏఆర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్‌లుగా పదోన్నతి

### పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమిషనరేట్ ఆర్మడ్ విభాగంలో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్‌లు హెడ్ కానిస్టేబుల్‌లుగా పదోన్నతి పొందిన సందర్భంగా వారిని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

స్వాతంత్ర్య అమర వీరుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రెండు నిమిషాల పాటు మోనం పాటించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్ లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను కలిసిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యా రాణి కలిశారు. హైదరాబాద్‌లోని వారి నివా సంలో గురువారం ఆయనను కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, నాయకులు కందుల పోశం తదితరులున్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని కలిసిన జిల్లా కార్యదర్శి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జాన్ వెస్లీని పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హైదరాబాద్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కలిసి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు వాసి జాన్ వెస్లీని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి నియమించడం హర్షనీయమని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేస్తూ ఎవరికి ఏ సమస్య వచ్చినా తన్కదెన ςశెలిలో పోరాటం చేస్తూ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచారని, ఎల్లవేళలా ఇదే పంథా కొనసాగిస్తూ ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, పెద్దపల్లి జిల్లా గైడ్ భూపాల్, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొజ్జా బిక్షమయ్యలు ఉన్నారు.

# పెద్దపల్లి వార్త



## కాలనీలో మహాత్మ గాంధీ వర్ధంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ వర్ధంతిని యైటింక్లయిన్‌కాలనీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహంకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, చంద్ర ప్రకాష్, సంకీర్త సతీష్ కుమార్, తాటిపల్లి దేవయ్య, కోలేటి సంపత్, గుండు అశోక్, రాచర్ల సత్యనారాయణ, నగునూరి సత్యం, కైలాస సాంబమూర్తి, కొత్త సత్తయ్య, చిట్టి మల్ల రమేష్ తదితరులున్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ

జూలపల్లి,ప్రభాతవార్త:



స్పర్శ్ కుష్టు అవగాహన కార్యక్రమం పక్షోత్సవాల్లో భాగంగా జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి సిబ్బంది తో కలిసి,కుష్టు వ్యాధి అవగాహన ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా,కుష్టు వ్యాధిగ్రస్తులకు మహాత్మా గాంధీ అందించిన సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.చర్మం పైన మొద్దుబారిన,స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉన్నట్లయితే ఆరోగ్య కేంద్రం కి వచ్చి పరీక్షించుకోవాలి. వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది.మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పర్సనల్ విభాగంలోని క్వార్టర్ సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.శ్రీలేఖకు ఆయన తోటి ఉద్యోగుల సమక్షంలో ఉద్యోగుల అత్యుత్తమ పనితీరు, పనిలో శ్రేష్టత కేటగిరీ క్రింద అప్రిషియేషన్ లెటర్, బహుమతి గురువారం అందజేశారు. వారికి కేటాయించిన క్వార్టర్ సెక్షన్ విధులలో ఆర్జీ 2 ఉద్యోగులకు సంబంధించిన క్వార్టర్ కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్ధవంతంగా పని చేసినందుకు ఆమెను అభినందించారు. తోటి ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, డిపార్ట్మెంట్స్ పర్సనల్ విభాగం ఉద్యోగులు చిప్ప సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సంజీవ్, మోనిక, మమతా, దేవరెడ్డి, దేవేందర్, సురేష్, జయ, సమత తదితరులున్నారు.

## సామూహిక అక్షరాభ్యాసాల కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసాల కరపత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ట్రస్మా నాయకులు ఆవిష్కరించారు ఈ మేరకు ఫిబ్రవరి 3న వసంత పంచం ఉండడంతో ఆలయ ఆలయ కమిటీ ట్రస్మా ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాట్లను చేశారు ఈ సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ భక్తులు వసంత పంచమి రోజున అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ మాట్లాడుతూ సోమవారం ఫిబ్రవరి 3న ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు ఉదయం నుండి ప్రత్యేక పూజా



కార్యక్రమాలు ఉంటాయన్నారు సాయంత్రము పల్లకి సేవ ఉయ్యాల సేవ ఉంటాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమల్ల గంగయ్య గౌడ్ రెయిన్బో ఈవెంట్ నిర్వాహకులు గంధం నరేష్ ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రము ఆనంద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల్ల దేవానంద్ కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్ తమ్మడి కనకరాజు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ఆదినారాయణ పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సోనియా గుడి వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, ప్రతి ఒక్కరు గాంధీ బాటలో సత్యం , అహింసా శాంతియుత మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ నిగరపు తిరుపతి, మేక లక్ష్మణ్, వీరబత్తినిప్రసాద్ నక్క అనిల్, హరినాథ్ ,ఇమామ్, కొండ బతిని అనిల్ ,పృథ్వీరాజ్, జాఫర్, నరసయ్య పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బారాస



**మల్యాల, ప్రభాతవార్త** బూటకపు 420 హామీలతో 420 పాలన సాగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలను అమలు చేసే బుద్ధి తెప్పించాలని కోరుతూ గురువారం మల్యాల మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి గాంధీ విగ్రహానికి బి ఆర్ ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు,2023 అసెంబ్లీ ఎన్నికల్లో. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఎన్నో హామీల నుంచి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, డిక్లరేషన్లు, గ్యారంటీలు హామీల పేరుతో 420 బూటకపు హామీలను ఇచ్చిన ప్రభుత్వం వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని 420 రోజులైనా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పైగా దురుద్దేశంతో టిఆర్ఎస్ పై నిందలు వేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జనగాం శ్రీనివాస్ ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అజారుద్దీన్, సురేష్ సామల దేవా రాజం, చిన్న దుర్గయ్య, అనిల్ రెడ్డి, అరుణ్, రియాజ్, సత్యం, రూపేష్ ,అమీర్, సల్మాన్ మల్లేశం, నరసయ్య పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

చొప్పదండి ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ చొప్పదండిపట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుందని వాళ్ళు చేసే పనులన్నీ అదేవిధంగా ఉన్నాయని అన్నారు తక్షణమే హామీలను అమలు చేయాలని కోరారు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినీపాల తిరుపతిరావు మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ చిలక రవి మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య మాచర్ల వినయ్ మాజీ మార్కెట్ చైర్మన్ లు గడ్డం చుక్కరెడ్డి చంద్రశేఖర్ గౌడ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ సి పెల్లి గంగయ్య గన్ను శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి మారం యువరాజ్ కొత్తూరు మహేష్ కృష్ణ సిరవేణి శ్రీకాంత్ నరేష్ రావణ్ పెద్దెల్లి అనిల్ వడ్లూరి భూమయ్య మా ఊరం మహేష్ రమేష్ గాండ్ల లక్ష్మణ్ బిసవేణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోని హరికిషన్ ఇప్పురపల్లిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు జాతీయ కుష్టు వ్యాధి నివారణోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులతో కూడా ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన డాక్టర్ రమణారావు డాక్టర్ షమీనా జబ్రి సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి ఆశ వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## సామూహిక అక్షరాభ్యాసాలకు ముస్తాబవుతున్న జ్ఞాన సరస్వతి ఆలయం..

### ఫిబ్రవరి 3న వసంత పంచమి ..

### అక్షరాభ్యాసాలకు ఏర్పాట్లు




**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం సామూహిక అక్షరాభ్యాసాలకు ముస్తాబవుతుంది ఫిబ్రవరి 3న వసంత పంచమి ఉండడంతో సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లను చేస్తున్నారు సామూహిక అక్షరాభ్యాసాలతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు సాయంకాలము పల్లకి సేవ తదితర కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య జ్ఞాన సరస్వతి మాత సన్నిధానములో నిర్వహించినందుకు ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు చొప్పదండి పట్టణంలో వెలసిన జ్ఞాన సరస్వతి మాత కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంల నిలుస్తుంది ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి అమ్మవారితోపాటు లక్ష్మీదేవి లలితా దేవి శక్తిపీఠం ప్రతిష్ట చేశారు ఆలయ ప్రహరీ లోపల విఘ్నేశ్వరుని ఆలయము పంచముఖ ఆంజనేయస్వామి ఆలయము ఉన్నాయి ప్రహరీ అవుతల శివుని మానస పుత్రిక అయిన మానసా దేవి సుబ్రమణ్య స్వామి లను నెలకొల్పారు ఫిబ్రవరి 3న వసంత పంచమి ఉండడంతో చిన్నారులకు అక్షర శ్రీకారం చుట్టేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు ఈ అవకాశాన్ని తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్చకులు కోరుతున్నారు అమ్మవారి కరుణ కటాక్షాలు వారి కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## 70 రోజుల్లో కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ, కోటి 15 లక్షలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం హుండీ ఆదాయాన్ని ఈవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు, ఈ సందర్భంగా ఆలయంలో 70 రోజులలో 12 హుండీల లో భక్తులు సమర్పించిన నగదు, కానుకలను లెక్కించగా నగదు రూ, ఒక కోటి 15 లక్షల 53291 ఆదాయం సమకూరి నట్లు అధికారులు వెల్లడించారు, అంతేకాకుండా మిశ్రమా బంగారం 55 గ్రాములు ,మిశ్రమ వెండి 3 కిలోలు 81 విదేశీ కరెన్సీ లను భక్తులు కానుక రూపంలో సమర్పించినట్లు తెలిపారు, లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ తోపాటు ఆలయ ఏఈఓ అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, హరిహరనాథ్ సునీల్, శ్రీనివాస్ ,ధర్మేందర్, ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు శ్రీ లలిత సేవా ట్రస్ట్ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

## ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రం చెందిన భోగ గంగ సాయి(25) అనే యువకుడు ఇటీవల దుబాయ్ లో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా, గురువారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ఈ సందర్భంగా ఆయన 10వేల ఆర్థిక సహాయం అందజేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి ,లక్ష్మణ్ ,రాజేశ్వర్ రెడ్డి రాజలింగం, ప్రకాష్ రెడ్డి, వంశీధర్ ,సతీష్ రెడ్డి ,వినయ్ అనిల్ ,ఇమామ్ ,హరినాథ్, మురళి, రామాంజనేయులు, విజయ్ ,గంగాధర్ ,జలంధర్, హుస్సేన్, శ్రీనివాస్ పాల్గొన్నారు,

# అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయం ముందు నమాజు చేసిన ముస్లిం యువకుడు

**చెప్పులతో గుడిలోకి వెళ్తుండగా అడ్డుకున్న ఆలయ సిబ్బంది**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ముందు గుర్తుతెలియని ముస్లిం వ్యక్తి నమాజ్ చేసి పాదరక్షలతో ఆలయాన్ని అపవిత్రం చేయడం పట్ల ఆలయ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం ఉదయం ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆలయం ఎదుట కొద్దిసేపు నమాజు చేశాడు .అనంతరం పాదరక్షలతో ఆలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. దీనిని చూసిన భక్తులు ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఆలయ



అధికారులు ఆ వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసి బయటకు పంపించారు. ఆలయం ఎదుట నమాజు చేసిన ముస్లిం వ్యక్తిపై కేసు నమోదు చేయాలని, విశ్వ హిందూ పరిషత్ నాయ కులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో కి గుర్తు తెలియని అన్య మతస్థుడు, చెప్పులు వేసుకుని ఆలయంలోకి వచ్చాడని, ఆలయం ముందు నమాజ్ చేయడని తీవ్రంగా ఖండిస్తున్నమని అన్నారు. కాగా ఈ సంఘటన ను వేములవాడ శివదీక్ష సేవా సమితి సభ్యులు కూడా తీవ్రంగా ఖండించారు.

# రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల పాలాభిషేకం

**చందుర్తి జనవరి 30 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం నుండి ఎన్గల్ గ్రామం వరకు గల బిటి రోడ్డు మరమ్మత్తులకు ప్రభుత్వం కోటి యాభై లక్షల రూపాయల మంజూరు చేయడం పట్ల చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ పేదల పెన్నిధి, నియోజక వర్గ అభివృద్ధి దాత ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అహర్ని శలు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడు తున్నారని అన్నారు. గత 25 సంవత్స రాలుగా ప్రజలలో ఒక్కడుగా ఉంటూ నియోజకవర్గం లోని ప్రతి అనువణువు తెలిసిన వ్యక్తిగా ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాలు అందజేయాల్సి న అవసరం లేకుండానే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు, సనుగుల గ్రామంలో కోటి 90 లక్షలు, మూడపల్లి గ్రామంలో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారని అన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రతి నిమిషం ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తి అది శ్రీనివాస్ కు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు పులి సత్యం, ఎనగంటి శంకర్, ల్యాండే తిరుపతి, లింగంపల్లి సత్తయ్య, గసికంటి ప్రభాకర్, అజయ్, ప్రణయ్, ల సత్తయ్య, బాణాల రవీందర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దుపొడుపు రంగారెడ్డి, బత్తుల ఏలియా రుద్రంగి మార్కెట్ డైరెక్టర్ లు నాయకులు పాల్గొన్నారు.

## బొల్లారం గ్రామ అభివృద్ధికి కోటి 5 లక్షల నిధులు మంజూరు

**సీఎం ,మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



వేములవాడ రూరల్ మండలం మామిడిపల్లి నుంచి బొల్లారం గ్రామం వరకు కోటి 5 లక్షల నిధులతో రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయీద్ అదిల్ పాషా ఆధ్వర్యంలో బొల్లారం గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్, మంత్రి సీతక్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు అడగగానే నిధుల కేటాయించినదుకు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులు ప్రభుత్వ విప్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే తమ గ్రామానికి అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వకులావరణం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శ్యామల గోవర్ధన్, జిల్లా డిసిసి సెక్రెటరీ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు దశరథం, మాజీ సర్పంచ్ ఇరువల మల్లేశం, ఇస్సాంపల్లి పరశురాం, మురుగం అనిల్, సుద్దాల కైలాసం, హేమంత్, నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## గాంధీ ఆలోచనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



జాతిపిత మహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకుపోయేలా నడుచుకోవాలని శాంతి సామరస్యంతోనే ప్రతి ఒక్కటి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు,వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారనీ,అనేక మంది స్వాతంత్ర సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లి దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చాడని అన్నారు. గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు మిడు మానేరు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని, త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో జోరుగా నాటుసారా అమ్మకం

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

కొనరావుపేట మండల కేంద్రంలో నాటు సారా జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి. జోరుగా నాటు సారా అమ్మకాలు జరుగుతుంటే ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తండాలలో దాడులు చేస్తున్నారు కానీ గ్రామాల్లో అమ్మకాలను అరికట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుడుంబా అమ్మకాలను వెంటనే అధికారులు అరికట్టాలని గ్రామస్తులు, మహిళలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వేములవాడ వార్త

## కస్తూర్బాలో ఖాకీ కిడ్స్ ప్రోగ్రాం

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ అభిషేక్ ఖాకీ కిడ్స్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ మోసాల గురించి, ఆన్‌లైన్‌లో జరుగు తున్న నేరాల గురించి అవగాహన కల్పించారు. ముబైల్ ఓటిపి, లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు. 1930 ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మనోజ్, పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్ర, అధ్యాపకురాలు, విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో పరీక్ష పే చర్చలో కొనరావుపేట విద్యార్థికి సన్మానం

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



భారత ప్రధాని నరేంద్ర మోడీతో జరిగిన పరీక్ష పే చర్చలో కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన విద్యార్థి అల్వాల సాయితేజ పాల్గొనగా, ఆయనను అభినందిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ యువత విద్యా రంగంలో ముందుండటం వలన మంచి మంచి అవకాశాలు లభిస్తాయని, ప్రధానితో పరీక్ష పే చర్చలో పాల్గొని మండలానికి వన్నె తెచ్చిన విద్యార్థి సాయితేజను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబోజీ లక్ష్మినారాయణ, సుద్దాల గ్రామ బూత్ అధ్యక్షులు కిషన్, బిజెపి మండల శాఖ ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, బిజెపి కోశాధికారి మైలారం వెంకటేశం, బిజెపివైఎం మండల అధ్యక్షుడు చల్ల జితేందర్ రెడ్డి, చర్లపల్లి వామన్, పోకల కిషన్, అవ్రం తిరుపతి, పిల్లి వెంకటేష్, గుండా శ్రీకాంత్, వేణు తదితరులున్నారు.

## మూడపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

**చందుర్తి,జనవరి 30: ప్రభాతవార్త:**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గురువారం సివిల్ రైట్స్ డే ( పౌర హక్కుల దినోత్సవం) నిర్వహించారు,రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ సిహెచ్, శ్రీనివాస్ అన్నారు, మండలంలోని మూడపల్లి అంబేద్కర్ సంఘంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు సాధనకు కృషి చేయాలి అన్నారు. పౌరుల పట్ల వివక్షలు చూపించకూడదని,హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరిచారు, గ్రామాల్లో అంటరానితనాన్ని ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దుర్గరాజు, ఐకేపీ ఏపీఎం రజిత,ఏఎస్సై వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై గాంధీ విగ్రహానికి వినతి

మసిబూసి మారేడు కాయ చేసిన ప్రభుత్వంపై ఆగ్రహం

చిగురుమామిడి, ప్రభాతవార్త



ఆరు గ్యారంటీల అమలు ఆశ చూపి, అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 420 రోజులకే పూర్తిగా విఫలం అయిందని, మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారని, రైతు భరోసా ఇవ్వలేని చేతకాని సర్కారుకు బుద్ధిని ప్రసాదించమంటూ గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ ఏడాది కాలం దాటినా గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించలేదని, 15వేలు అని వాగ్దానం చేసిన రైతు భరోసా అతీ గతి లేదని, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, ఆర్టీసీ ఉచిత పథకం ద్వారా ప్రభుత్వానికి రోజు రోజుకు నష్టం పెరుగుతుందని, పెంచుతామన్న ఆసరా ఫించన్ల అమౌంట్‌లపై ఇప్పటి వరకు ఉలుకు, పలుకు లేదని, సకాలంలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో గ్రామాల అభివృద్ధి గాడి తప్పుతుందని వారు దుయ్యబట్టారు. మార్పు పేరుతో ప్రజలను నట్టేటా ముంచి నవ్వుల పాలవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని మహాత్మా గాంధీని వేడుకుంటున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగ వెంటరమణారెడ్డి, దుడ్డెల లక్ష్మీనారాయణ, కరివేద మహేందర్‌రెడ్డి, ఆకవరం మఠం శివప్రసాద్, రామోజు కృష్ణమాచారి, బెజ్జంకి లక్ష్మన్, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, సన్నీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, పెసరి రాజేశం, నాగెల్లి రాజిరెడ్డి, బుర్ర తిరుపతి, సర్వర్ పాషా, శ్యామకూర సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## జేఎన్టీయూ విద్యార్థులకు కృత్రిమ మేధా అవగాహన సదస్సు

రామగిరి ప్రభాతవార్త:




ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ చాప్టర్ (ఐఐఐఈ, హైదరాబాద్) యొక్క 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మంథని జెఎన్టియు విద్యార్థులకి కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఐఐఐఈ, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ ఎం ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో ఎస్టిపిపి నుండి వి. భార్గవ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కృత్రిమ మేధ అనగానేమి,ఈ కృత్రిమ మేధ ను మనం ఎందుకు వాడాలి,ఈ కృత్రిమ మేధ వల్ల కలిగే లాభాలు ఏమిటి వంటి అంశాల మీద ఈ సదస్సు లో అవగాహన కల్పించారు.కృత్రిమ మేధ అనేది ఒక ఇంజనీరింగ్ విభాగానికే కాకుండా అన్ని రంగాలలోనూ దీని ఉపయోగం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఈ కృత్రిమ మేధను ఆధారం చేసుకుని పని చేస్తారన్నారు.సాంకేతిక పరంగా కృత్రిమ మేధ కొరకు ఉపయోగించే సాఫ్ట్వేర్ టూల్స్ గురించి తెలపడం జరిగింది.అలాగే దీనిని ఉపయోగించడం వల్ల ప్రొడక్టివిటీ పెరుగుతుందని అన్నారు. ఈ సదస్సు లో సుమారు 200 మంది జేఎన్టీయూ మంథని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కె.చంద్రశేఖర్, హానరబుల్ సెక్రెటరీఐఐఐఈ , ఆర్జీ3 జీయం ఎన్.సుధాకరరావు, ఆర్జీ టు జి.ఎం బి.వెంకటయ్య, జేఎన్టీయూ మంథని ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి 3వ, 4వ, 5వ తరగతుల విద్యార్థిని,విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బైక్ పై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కారు ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ తప్పని సరిగా వాడాలని, రోడ్డు పై వెళ్ళే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి స్థానిక పోలీస్ వారికి సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు పాటల ద్వారా, నృత్యాల ద్వారా తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో 5వ తరగతి కి చెందిన రిత్విక్ అనే అబ్బాయి యమ ధర్మరాజు వేషం లో ఆకట్టుకున్నాడు. హెల్మెట్ లేకుండా వచ్చు ప్రయాణికులను యమ ధర్మరాజు నిన్ను నరకానికి తీసుకెళ్తా మానవ అనే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి రామగిరి ఎస్సై చంద్ర కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కృష్ణవేణి విద్యార్థులు చాలా బాగా వివరించారని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయుటలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందు వరుసలో వుంటుందని




అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు తప్పవు

- ముత్తారంలో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే చట్టపరంగా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరాని వారిగా చూసిన, వారిని ఆలయాల్లోకి అనుమతించకపోయిన, రెండు గ్లాసుల విధానం పాటించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన తేదితో తెల్లప్యాలల ప్యాకెట్లు అమ్ముతున్న కిరాణా దుకాణం

వీర్నపల్లి ప్రభాత వార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గల ఓ కిరాణ దుకాణంలో ప్రతి రోజు చిన్న వయసు వారి నుండి పెద్ద వారు, పండుగా దినల్లో ఏ చిన్న శుభ కార్యం జరిగిన యువత ఎక్కువగా ఆహారంగా తీసుకునే మూర్ మురె తెల్లప్యాలలు వాడు కోవలసిన తేది దాటినా ప్యాలల ప్యాకెట్లను విక్రస్తు కొనుగోలు దారులపైకి దురుసుగా ప్రవర్తిస్తున్న దుకానదారు మూడ శంకర్ కుటింబికులు మండల కేంద్రంలోని చాల వరకు అద్దు అదుపు లేనివిదంగా ఇష్టం వచ్చిన ధరలకు నిత్యావసర సరుకులు అమ్ముతున్నారని, ఒక్క కిరాణ దుకాణానికి మరో దుకాణానికి అమ్మకం ధరల్లో పది రూపాయల నుండి ఇరువై రూపాయల నియంత్రణ లేని ధరలతో అమ్ముతున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి ధరల విషయంలో సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## ఇద్దరు అంగన్‌వాడీ టీచర్ల పదవీ విరమణ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఓడేడు 1 అంగన్‌వాడీ టీచర్ రాజమల్లమ్మ, అడవి శ్రీరాంపూర్ 1 అంగన్‌వాడీ టీచర్ రాజమ్మ గురువారం పదవీ విరమణ పొందారు. పదవీ విరహణ పొందిన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల సూపర్ వైజర్ సూర్యకళ పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు రాజమల్లమ్మ, రాజమ్మలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన కమల ప్రవళిక (30) క్యాన్సర్ బారిన పడి గత నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు ఉంది. చేతిలో ఉన్న డబ్బులు వైద్య ఖర్చులకు, మందులకు ఉపయోగించడంతో, భర్త కమల సాయికృష్ణ చిన్నపాటి హోటల్ నిర్వహించడంతో వచ్చిన సంపాదన భార్య వైద్య ఖర్చులకు, ఇద్దరు పిల్లల చదువులకు మారిపోవడంతో గత కొన్ని రోజులుగా నిత్య అవసర సరుకులు ఇంట్లో లేక ఉదయం ఫౌండేషన్ ని సంప్రదించగా గురువారం ప్రవళిక కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులు, 1000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజ్, దొంతి మధు, పంచతి రాజేష్, పంచతి వేణుగోపాల్, బొల్లెం నరేష్, నాయకులు దేశెట్టి రాజరెడ్డి, కోటగిరి వెంకటస్వామి, గుడ్ల నాగరాజు, పుప్పాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3, అడ్రియాల ఏరియాలలో అమరవీరుల దినోత్సవం

రామగిరి ప్రభాతవార్త:



అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.యం. కార్యాలయ ఆవరణలో గురువారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ, భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన ఎంతో మంది త్యాగమూర్తులు, మహానుభావులు, సమరయోధులను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి రోజున అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, వివిధ విభాగాధిపతులు చంద్రశేఖర్, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# అబ్దుల్ కలాం ఆశయాలను నెరవేర్చాలి

ధర్మపురి ప్రభాతవార్త.

భారతదేశంలో అత్యధిక సంఖ్యలో యువకులు ఉన్నారని, యువకులు అబ్దుల్ కలాం ఆశయాలను నెరవేర్చాలని లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నైతిక విలువలు, కుటుంబ బాధ్యతలు తదితర అంశాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోలిస్తే అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశం అని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసి వారు సన్మార్గంలో వెళ్లేందుకు లీడ్ ఇండియా ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా స్పెషల్ ఆఫీసర్ అరుణ, ట్రైనర్స్ జక్కుల తిరుపతిరావు, హిమజ, అర్చన, రమ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**ద్యాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..**

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం మేడారం గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో గురువారం రోజున ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని గెలుపొందిన జట్లకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ద్యాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, వారిని ఈ సందర్భంగా అభినంది స్తున్నామని, మున్ముందు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని, ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వారికి శిక్షణ ఇచ్చే విషయంలో నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కటారి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి న మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు. మండల కేంద్రానికి చెందిన పోతంశెట్టి ఆనందం, నరసాపురం లక్ష్మి లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చెవులమద్ది రాజయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకుని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంట ఏ ఏం సి డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిస్టంపేట రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి, బాలే తిరుపతి, పొన్నం రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన పిఎస్ఆర్

ఎండపల్లి, ప్రభాత వార్త:



మండలంలో పలు గ్రామాల్లో ఆపదలో ఆన్న వారికి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆర్ గురువారం మండలం లోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన మండల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు ( బాపు) పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా(10000) పదివేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్, పి ఎస్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా జాతిపిత గాంధీజీ వర్ధంతి

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లో ఆర్యవైశ్య వాసవి క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో ముఖ్య అతిథి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ, మరియు మండల వాసవి అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్, కోశాధికారి గుంత సతీష్, ఆధ్వర్యంలో జనవరి 30 రోజున గాంధీజీ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసినారు, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు, వైశ్య సోదరులు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ధర్మారం గాంధీ చౌక్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గాంధీ ని వారి అనుభూతిని కొనియాడడం జరిగింది. ఈ సమావేశానికి లయన్ క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కిరవీందర్ శెట్టి రీజన్ చైర్మన్ తన్నీర రాజేందర్, మరియు .ట్రెజరర్ కట్ట రమేష్ విపి ఇప్ప మల్లేశం . చంద్రకాంత్ రెడ్డి . మరియు రాజన్న .అకనపల్లి చంద్రయ్య విట్ట రవి . డాక్టర్ కుమార్ . మల్లేశం (వైన్స్) ఈగం ప్రసాద్. పలువురు సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు అవ్వడం జరిగింది.

## మహాత్మ గాంధీకి బిఆర్ఎస్ నాయకుల వినతిపత్రం

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రధాన కుండలి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన అసమర్థ కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధినీ ప్రసాదించాలని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనుబంధ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకులు, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## హామీల అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలు నెరవేర్చలేదని హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి అమలుపరిచే బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని 420 రోజులు పూర్తయినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో హామీలు నెరవేర్చలేదని హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు పరచే విధంగా మహాత్మా గాంధీ వారికి బుద్ధి ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, చందోలి ఫాక్స్ చైర్మన్ గంధే మాధవరావు, డైరెక్టర్ కచ్చు కొమురయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్, మాజీ సర్పంచ్లు రాగం శంకరయ్య, నల్ల శ్యామ్, బలభక్తుల కిషన్, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు ఒడ్నాల ఆంజనేయులు, ఎడమల మల్లారెడ్డి, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ ,గోలి గంగారెడ్డి, కలకోట సత్యం, సామల వీరాస్వామి, సిద్ధాంకి మల్లారెడ్డి, పుట్టపాక సత్యం, కడమండ వెంక టీ, తొట్ల లక్ష్మీరాజం, మ్యాదరి రమేష్, శ్రీపత్తుల శంకరయ్య ,బూస లింగయ్య, సిరవేణి రవి తదితరులు పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ధర్మారం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కళ్ళు తెరిపించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధమవ్వాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పారదర్శకంగా గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్‌లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో



అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం జనవరి 29న మృతి చెందిన అంతర్గాం ఎంపీడీవో అలీముద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కలెక్టర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, హౌసింగ్ ఈఈ రాజేశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు, డిఎల్‌పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ చర్యలు

సిరిసిల్ల బ్యూరో , జనవరి 30, ప్రభాతావార్త :

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**-త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష**




రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరిగే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవాని పల్లి 120 ఎం.ఎల్.డి, గంభీరావు పేట్ మండలంలోని కోలమద్ధి 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలు ( 271 రూరల్, 29 అర్బన్) నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 11 ఆవాసాలలో నీటి లీకేజీలు, రైల్వే, రోడ్డు భవనాల శాఖ వల్ల మరమ్మత్తు గురయ్యాయని , వీటి పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి త్రాగు నీటి సరఫరా సమస్యలను గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి ఆవాసాలకు బల్క్ వాటర్ సప్లై సక్రమంగా జరుగుతుందా, ఇంట్రా పైప్ లైన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందుతుందో లేదో స్పెషల్ డ్రైవ్ లో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ కోసం ప్రతి మండలంలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఇంజనీరింగ్ అధికారులు ప్రతి ఆవాసాని కి వెళ్లి త్రాగునీటి సరఫరాను పరిశీలించాలని కోరారు.వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నీటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు అవకాశం ఉందో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1800599 4007 ఏర్పాటు చేశారని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ రాము ,ఎంపీడీవోలు, ఏ.ఈలు ఎంపీఓలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు చేరిన కరీంనగర్ టీయూడబ్లూజే ఎన్నికల వ్యవహారం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

గతేడాది డిసెంబరులో జరిగిన కరీంనగర్ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్లూజే)ఐజేయూ ఎన్నికల వ్యవహారం హైకోర్టుకు చేరింది. టీయూడబ్లూజే కరీంనగర్ విభాగంలో సభ్యత్వ నమోదులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ యూనియన్ సభ్యుడైన చెలుకల రామక్రిష్ణరెడ్డి ఎన్నికలకు ముందు జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అనంతరం అదే ఎన్నికల్లో పోటీ చేసిన రామక్రిష్ణరెడ్డి ఎన్నికల ప్రక్రియపై పలు అభ్యంతరాలు లేవనెత్తారు. సభ్యత్వ జాబితా అందుబాటులో ఉంచకపోవడం, సభ్యత్వం జరిగిన తీరుపై అనేక సందేహాలను వ్యక్తపరిచారు. అయినా, ఎన్నికలు నిర్వహించిన అడ్‌హక్ కమిటీ, ఎన్నికల అధికారులు పట్టించుకోకుండా గతేడాది డిసెంబరు 11వతేదీన ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా, అదనంగా పలు సభ్యత్వాలు చేర్చడం, వారికి అప్పటికపుడు ఓటు వేసే అధికారంతోపాటు ఎన్నికల్లో నిలుచునే అవకాశం కూడా కల్పించారన్న ఆరోపణలు రావడం పెద్ద దుమారానికే దారి తీసింది. అనంతరం చెలుకల రామక్రిష్ణారెడ్డి ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని, పూర్తిగా ఒకవర్గానికి కొమ్ముకాసేలా అనుకూలంగా వ్యవహరించారని ఆరోపిస్తూ డిసెంబరు 16వతేదీన కార్మికశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులో యూనియన్ బైలాస్‌కు వ్యతిరేకంగా మేనేజింగ్ ఎడిటర్లు, యాజమాన్య ప్రతినిధులకు, స్థానికేతరులకు, విలేకరులు కానివారికి సభ్యత్వం కల్పించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో యూనియన్‌లో ఆఫీస్ బేరర్లుగా పనిచేసిన వారితోపాటు పలువురు సీనియర్ సభ్యులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించారని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. తాను, కలెక్టర్, కార్మికశాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో యూనియన్ సభ్యుడు రామక్రిష్ణ హైకోర్టును ఆశ్రయించాడు. ఎన్నికల్లో సభ్యత్వం విషయంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని, తాజాగా జరిగిన కరీంనగర్ టీయూడబ్లూజే శాఖ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన అధ్యక్షుడు యూనియన్ నిబంధనల ప్రకారం ప్రాథమిక సభ్యత్వానికే అనర్హుడని, సంబంధిత సాక్ష్యాలతో సహా హైకోర్టులో కేసు దాఖలు చేశారు. దీనిని విచారించిన హైకోర్టు రెండు వారాల్లో సంబంధిత అధికారులు యూనియన్ సభ్యుడు రామక్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్, కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.


JUSTICE NAGESH
WRIT PETITION No.1878 o
This writ petition is filed seeking the following
"to issue a Writ, order or direction more particularly in the nature of Writ of Mandamus declaring the inaction of the respondent Nos.3 and 4 clandestine manner in taking action on the representation of the petitioner dated 16.12.2024 as arbitrary, illegal and in violation of Articles 14, 21 and 300A of the Constitution [of In]dia and consequently direct the respond[ent Nos.3] and 4 to conduct necessary enquiry [on the repres]entation of the petitioner and ... orders cancelling the elect[ion] ... and ordering fresh

# ఎన్నికల ప్రవర్తనా నియామవళిపై దిశా నిర్దేశం

కరీంనగర్,ప్రభాతవార్త:



ఎన్నికల ప్రవర్తనా నియామవళి తదితర అంశాలపై గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయవర్గాలకు షెడ్యూల్ వెలువడినందున ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని అన్నారు. మార్చి 8 వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రజలను ప్రభావితం చేసేలా ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడలపై రాతలు, చిత్రపటాలు తొలగించామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏ ర్యాలీల కైనా, సమావేశాలకైనా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే అభ్యర్థులు గాని, ఇతరులు గాని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరించే ఆర్డీఓలకు తమ ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి వేసినట్లు తెలిపారు. వాహనాల వినియోగానికి ఏఆర్వోల అనుమతి తప్పనిసరిగా తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను నమోదు చేస్తామని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించరాదని, ఉల్లంఘిస్తే నిబంధనల ప్రకారం చర్య తీసుకుంటామని అన్నారు.మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 15 జిల్లాలు, 35 డివిజన్లు, 271 మండలాలు ఉన్నాయని తెలిపారు. 499 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్లలో ఆర్డీవోలు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల నియోజకవర్గానికి 274 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

# ఆరోగ్య, ఆశ కార్యకర్త బాలింతల గృహాలను సందర్శించాలి

**జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రతి బాలింత ఇల్లు సందర్శించి బాలింతలు తీసుకునే జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు, చిన్న పిల్లలకు పాలు పట్టడం స్నానాలు చేపించడం తదితర జాగ్రత్తలు తెలుపాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారుస్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2024 ఏప్రిల్ నెల 1వ తారీకు నుండి ఇప్పటివరకు జరిగిన 104 చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ , ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు . ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ డిఎస్ఓ తిరుపతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు